www.eenadupratibha.net

# టీఎస్ టెట్

## పేపర్ – 2: మ్యాథమాటిక్స్ & జనరల్ సైన్స్

## మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మార్కులు: 150**

**1.** కిందివాటిలో ప్రజ్ఞకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.

1) ప్రజ్ఞా వికాసం వైయక్తిక భేదాలను చూపుతుంది.

2) ప్రజ్ఞ పుట్టుకతో వచ్చే కారకం అయినప్పటికీ కౌమారదశ వరకు దీన్ని పెంచుకోవడం, తగ్గించుకోవడం చేయవచ్చు.

3) యాంత్రిక అమూర్త ప్రజ్ఞలను కొలవచ్చు కానీ సాంఘిక ప్రజ్ఞను కొలవలేం.

4) ప్రజ్ఞకు శూన్య స్థానం ఉండదు.

**2.** కింది వ్యాఖ్యల్లో వ్యక్త్యంతర భేదాన్ని గుర్తించండి.

1) శేషు అనే అధ్యాపకుడు తోటివారికంటే అధిక సాంఘిక సంబంధాలు కలిగి ఉండటం.

2) మనోజ్ అనే అనే బాలుడు చదువు, ఆటపాటల్లో చూపే ఆసక్తిని సంగీతంలో చూపలేడు.

3) పునీత్ కంప్యూటర్‌పై చూపే ఆసక్తి తోటి విద్యార్థులతో ఆటలు ఆడటానికి చూపలేడు.

4) మోహిత్ ఆటలు బాగా ఆడగలడు కానీ పాటలు సరిగా పాడలేడు.

**3.** నేపాల్‌లో జరిగిన భూకంప బాధితులకు ప్రశాంత్ అనే బాలుడు ఇతరుల ప్రోద్బలంతో సంబంధం లేకుండా తన బాధ్యతను గుర్తించి సహాయ సహకారాలను అందిస్తున్నాడు. కోల్‌బర్గ్ నైతిక వికాస దశల్లో ఈ చర్య ఏ దశను సూచిస్తుంది?

1) ఒప్పందాలు, వ్యక్తిగత హక్కులు ప్రజాస్వామికంగా అంగీకరించిన చట్టబద్ధ నీతి

2) అధికారం, సాంఘిక క్రమాన్ని అనుసరించే చట్టబద్ధ నీతి

3) మంచి బాలుడి నీతి

4) సహజ సంతోష అనుసరణ సాధనోపయోగ దశ

**4.** దొంగతనం, అన్యాయ మార్గాల్లో డబ్బు సంపాదించిన ఒక వ్యక్తి పాపభీతితో దానధర్మాలు చేయడం ప్రారంభించాడు. ఈ వ్యక్తి ఉపయోగించుకున్న రక్షక తంత్రం ఏది?

1) హేతుకీకరణం  2) వ్యక్తీకరణం  3) ప్రాయశ్చిత్తం  4) బౌద్ధీకరణం

**5.** పూర్వకాలం గూఢచారులు ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రజలకు తెలియకుండా రాజుకు ఆ విషయాలను చేరవేసేవారు. మనో అధ్యయన పద్ధతుల్లో దీన్ని ఏ పరిశీలనగా భావించవచ్చు?

1) సహజ పరిశీలన  2) సహభాగి పరిశీలన

3) అసంచరిత పరిశీలన  4) నియంత్రిత పరిశీలన

**6.** ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యప్రణాళిక అంశాలతో పాటు సహ పాఠ్యప్రణాళికా అంశాలైన గ్రంథాలయం, ఆటస్థలం, నీతి కథల కల్పన లాంటి అంశాలను చేకూర్చడం ద్వారా వారిలో సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించవచ్చు. ఈ వాక్యంలోని ఉద్దీపనావరం ఏది?

1) పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలు  2) సంపూర్ణ మూర్తిమత్వం

3) విద్యార్థిలోని ఆసక్తి  4) పైవన్నీ

www.eenadupratibha.net

**7.** మార్గదర్శకత్వానికి సంబంధించి సరైన అంశమేది?

1) వ్యక్తి వికాసం సాంఘిక పరిపక్వతకు సంబంధించింది.

2) వ్యక్తి అభివృద్ధి సాంఘిక పరిపక్వతకు సంబంధించింది.

3) వ్యక్తికి ఎదురయ్యే అవరోధాలను అధిగమించడానికి ఉపయోగపడుతుంది.

4) పైవన్నీ

**8.** కిందివాటిలో మూర్తిమత్వ లక్షణానికి సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) మూర్తిమత్వం గతిశీలమైంది, విస్తృతమైంది.

2) మూర్తిమత్వం అంటే వ్యక్తిలో కేంద్రీకృతమైన ప్రత్యేకించి కొన్ని నిర్దిష్ట లక్షణాంశాల కలయిక.

3) మూర్తిమత్వం అభ్యసనం, అనుభవం ద్వారా ఏర్పడే భావన.

4) సమరూప, అసమరూప కవలల్లో కూడా మూర్తిమత్వానికి సంబంధించి వైయక్తిక తేడాలుంటాయి.

**9.** బాలుడు తనలోని ఉద్వేగాలను తనకు తాను నియంత్రించుకోలేకపోవడం, నిరంతరం ఏదో ఒక అంశం గురించి మాట్లాడుతూ ఉండటం లాంటి లక్షణాలను కనబరుస్తూ ఉంటే ఇది ఏ దశ లక్షణం?

1) కౌమార దశ

2) పూర్వ బాల్యదశ

3) శైశవ దశ

4) ఉత్తర బాల్యదశ

**10.** కిందివాటిలో 'పియాజె'కు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.

1) జీవిలో సంజ్ఞానాత్మక వికాసం పురోగామి, తిరోగామిగా సంక్రమిస్తుంది.

2) ప్రాణం లేని వస్తువులకు ప్రాణం ఆపాదించడమే 'ఏనిమిజం'.

3) పదిలపరుచుకునే భావన మూర్త ప్రచాలక దశలో ఏర్పడుతుంది.

4) శిశువు జ్ఞానేంద్రియాలపై సమన్వత ఏర్పరుచుకునేది ఇంద్రియ చాలకదశ

**11.** 4వ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఇటీవల నిర్వహించిన సమ్మేటివ్ – III లో విద్యార్థులు వేర్వేరు మార్కులను పొందారు. కానీ ఉపాధ్యాయుడు వారందరికీ ఒకే విధంగా బోధించాడు. అయితే ఇది ఏ వికాస నియమాన్ని సమర్థిస్తుంది?

1) వికాసం సంచితమైన స్వభావాన్ని కలిగి ఉంటుంది.

2) వికాసం సాధారణ నుంచి నిర్దిష్టానికి సాగుతుంది.

3) వికాసం క్రమానుగతమైంది.

4) వికాసం వైయక్తిక భేదాలను చూపుతుంది.

**12.** ఆత్మకేంద్రక సిద్ధాంతం, సార్వత్రిక వ్యాకరణ సిద్ధాంతాలు ఎవరికి సంబంధించినవి?

1) కార్ల్ రోజర్స్, నోమ్ ఛోమ్‌స్కీ

2) కార్ల్ రోజర్స్, వైగాట్‌స్కీ

3) వైగాట్‌స్కీ, కార్ల్ రోజర్స్

4) నోమ్ ఛోమ్‌స్కీ, కార్ల్ రోజర్స్

**13.** "Frames of Mind: The Theory of Multiple Intelligence" గ్రంథ రచయిత ఎవరు?

1) థారన్‌డైక్

2) గోల్‌మన్

3) వైగాట్‌స్కీ

4) గార్డినర్

**14.** విద్యాహక్కు చట్టం – 2009 ప్రకారం సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) ప్రతి ప్రాథమిక పాఠశాల ఒక విద్యా సంవత్సరంలో కనీసం 200 రోజులు పనిచేయాలి.

2) ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిని అనుసరించి పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పరవచ్చు, ఏర్పరచకపోవచ్చు.

3) జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో ఈ చట్టం అమల్లో లేదు.

4) 2010, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

**15.** తరగతి గదిలో విద్యార్థి, ఉపాధ్యాయుడు ఇద్దరూ క్రియాత్మకంగా ఉన్నారు. నియంతృత్వ రహిత వాతావరణాన్ని కల్పించి పాఠ్యాంశాన్ని బోధిస్తే దీన్ని ఈ రకమైన నాయకత్వంగా చెప్పవచ్చు?

1) అనుజ్ఞ నాయకత్వం
2) నియంతృత్వ నాయకత్వం
3) ప్రజాస్వామ్యయుత నాయకత్వం
4) అధికారయుత నాయకత్వం

**16.** జాతీయ ప్రణాళిక చట్రం – 2005 ప్రకారం నిర్దేశించిన సూత్రాల్లో లేనిదాన్ని గుర్తించండి.

1) పరీక్షలు సమానత కలిగి ఉండి, వాటిని తరగతి గదిలో సమైక్యపరచడం.

2) అభ్యసనం అంటే పాఠ్యపుస్తకాలకు సంబంధించింది మాత్రమే కాదు.

3) అభ్యసనంలో తార్కికం, బట్టీ విధానానికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం.

4) పైవన్నీ సరైనవే.

**17.** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యేక పాఠశాలలో కాకుండా సాధారణ పాఠశాలల్లో అందరితో కలిపి అందించే విద్య ఏది?

1) ప్రత్యేక విద్య
2) సహిత విద్య
3) విలీన విద్య
4) సహిత, విలీన విద్య

**18.** ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడానికి ముందు గత పాఠ్యాంశంలోని సులభతరమైన అంశాలను విద్యార్థులకు గుర్తు చేస్తూ క్రమంగా నూతన పాఠ్యాంశాన్ని ప్రారంభించాడు. థారన్‌డైక్ అభ్యసనా అంశాల్లో ఇది ఏ నియమాన్ని పాటిస్తుంది?

1) అభ్యాస నియమం
2) ఫలిత నియమం
3) ఉపయోగితా నియమం
4) సంసిద్ధతా నియమం

**19.** ఉద్దీపన, ప్రతిస్పందనలతో సంబంధం లేకుండా కేవలం 'జ్ఞాన నిర్మాణమే' అభ్యసనం అని పేర్కొన్న సిద్ధాంతమేది?

1) యత్నదోష అభ్యసన సిద్ధాంతం
2) శాస్త్రీయ నిబంధనం
3) కార్యసాధక నిబంధనం
4) సాంఘిక – సాంస్కృతిక అభ్యసనం

**20.** తరగతి గదిలో బాగా చదివే విద్యార్థి బాగా ఈత కొట్టడం కూడా నేర్చుకున్నాడు. ఇందులోని అభ్యసనా బదలాయింపు ఏది?

1) పురోగమన బదలాయింపు
2) పార్శ్వ బదలాయింపు
3) శూన్య బదలాయింపు
4) రుణాత్మక బదలాయింపు

**21.** అంతర్ దృష్టి అభ్యసనం సమర్థించని అంశమేది?

1) బట్టీ విధానాన్ని ప్రోత్సహిస్తుంది.
2) అభ్యసన బదలాయింపు జరుగుతుంది.
3) జ్ఞానం, ఆలోచనలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది.
4) ఇది సంక్లిష్ట అభ్యసనం.

**22.** ఉపాధ్యాయుడి వేషధారణ, ప్రవర్తనను చూసి ఒక బాలుడు భయం వ్యక్తం చేసేవాడు. కొద్ది రోజులకు ఈ భయాన్ని మెల్లగా ఆ ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టుకు కూడా కల్పించుకుంటే పావ్‌లోవ్ ఏ నియమాన్ని సమర్థిస్తున్నట్లు గుర్తించాలి?

1) ఉన్నత క్రమ నిబంధనం
2) అయత్నసిద్ధ స్వాస్థ్యం
3) సామాన్యీకరణం
4) విరమణ లేదా విలుప్తీకరణం

**23.** ఒక ఉపాధ్యాయుడు విద్యార్థికి 10 అర్థవంతమైన – అర్థరహితమైన పద జాబితాను ఇచ్చి పరిశీలించమని కోరాడు. తర్వాత అర్థవంతమైన పదానికి జత చేసిన అర్థరహితమైన పదం, అలాగే అర్థరహిత పదానికి జత చేసిన అర్థవంతమైన పదాన్ని చెప్పమన్నాడు. ఇది ఏ రకమైన పునఃస్మరణ పద్ధతి అవుతుంది?

1) శబ్ద ప్రమాణం 2) ఆకృతుల పునరుత్పాదనం

3) స్మృతి - విస్మృతి 4) ద్వంద్వ సంసర్గలు

**24.** బాలుడు తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా తన సమవయస్కులతో ఆటలాడి ఆనందపడుతుంటే దీన్ని ఈ రకమైన ప్రేరణగా చెప్పవచ్చు?

1) సాధారణ ప్రేరణ 2) సహజ ప్రేరణ 3) కృత్రిమ ప్రేరణ 4) బహిర్గత ప్రేరణ

**25.** విద్యార్థి పుష్పించని మొక్కలను ప్రత్యక్షంగా చూసి, పరిశీలించి గుర్తుంచుకున్నాడు. దీన్ని ఏ రకమైన స్మృతిగా చెప్పవచ్చు?

1) నిష్క్రియాత్మక స్మృతి 2) బట్టీ స్మృతి 3) క్రియాత్మక స్మృతి 4) స్వల్పకాలిక స్మృతి

**26.** అభ్యసనానికి సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) అనుభవం, శిక్షణ ద్వారా కలిగే శాశ్వతమైన, తాత్కాలికమైన మార్పు.

2) జీవిత పర్యంతం జరిగే అవిచ్ఛిన్నమైన ప్రక్రియ.

3) అభ్యసనం ప్రతివ్యక్తికీ తగినట్లుగా వైయక్తిక భేదాలను చూపే ప్రక్రియ.

4) ఇది సంచితమైన ప్రక్రియ.

**27.** కిందివాటిలో పరికరాత్మక నిబంధనకు సంబంధించిన అంశం ఏది?

1) జీవి నిష్క్రియాత్మకంగా ఉంటుంది.

2) ఇది నియత విద్యావిధానాన్ని పెంపొందించే అంశం.

3) థారన్‌డైక్ సామీప్యతా నియమాన్ని సమర్థిస్తుంది.

4) ఇది అనియత విద్యావిధానాన్ని సమర్థిస్తుంది.

**28.** ఒక విద్యార్థి తెలుగులో వారాలను నేర్చుకున్న తర్వాత ఆంగ్లంలో వారాలను కంఠస్థం చేశాడు. అయితే కొంత కాలానికి తెలుగు వారాలను చెప్పమన్నప్పుడు ఆంగ్లం వారాలే గుర్తుకు వస్తే ఈ బాలుడిలో జరిగిన అవరోధమేది?

1) పురోగమన అవరోధం 2) తిరోగమన అవరోధం

3) పై రెండూ 4) ఏదీకాదు

**29.** కిందివాటిలో వైయక్తిక, నిష్పాదనా పరీక్ష ఏది?

1) ఆర్మీ ఆల్ఫా పరీక్ష 2) భాటియా ప్రజ్ఞా పరీక్ష

3) రావెన్స్ స్టాండర్డ్ ప్రోగ్రెసివ్ మాట్రిసిస్ పరీక్ష 4) ఆర్మీ బీటా పరీక్ష

**30.** వైఖరి లక్షణాల్లో సరికానిది ఏది?

1) వైఖరి వైయక్తిక భేదాలను చూపుతుంది.

2) వైఖరులు పుట్టుకతో వచ్చి, పరిసరాలతో అనుగుణ్యం చెందుతాయి.

3) వైఖరులు లింగ భేదాన్ని చూపుతాయి.

4) వైఖరులు అస్థిరమైన స్వభావాన్ని కలిగి ఉంటాయి.

**31.** తెలుగులోకి వచన కవిత ఏ సాహిత్య ప్రభావంతో వచ్చింది?

1) హిందీ 2) ఉర్దూ 3) సంస్కృతం 3) ఆంగ్లం

**32.** 'దళిత మేనిఫెస్టో' అనే కవితను రాసినవారు?

1) గుర్రం జాషువా 2) కొలకలూరి ఇనాక్

3) చెరబండరాజు 4) సలంద్ర లక్ష్మీనారాయణ

**33.** ఏ రచనకు పి.వి.నరసింహారావుకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు వచ్చింది?

1) వేయి పడగలు 2) అబలా జీవితం 3) సహస్రఫణ్ 4) ఇన్‌సైడర్

**34.** నన్నయ కవితా లక్షణం కానిది ఏది?

1) అక్షర రమ్యత 2) ప్రసన్న కథా కలితార్థయుక్తి

3) రసాభ్యుచిత బంధం 4) నానారుచిరార్థ సూక్తి నిధిత్వం

**35.** బాగా ప్రసిద్ధి పొందిన "జైలు" కథల సంపుటి ఎవరిది?

1) వట్టికోట ఆళ్వారు స్వామి 2) పొట్లపల్లి రామారావు

3) దాశరథి రంగాచార్య 4) పాకాల యశోదా రెడ్డి

**36.** తెలుగులో తొలి రామాయణం ఏది?

1) మొల్ల రామాయణం 2) నిర్వచనోత్తర రామాయణం

3) రంగనాథ రామాయణం 4) భాస్కర రామాయణం

**37.** దేశోద్ధారక గ్రంథమాల స్థాపకుడు ఎవరు?

1) కాశీనాథుని నాగేశ్వరరావు 2) కొమర్రాజు లక్ష్మణరావు

3) సురవరం ప్రతాపరెడ్డి 4) వట్టికోట ఆళ్వారు స్వామి

**38.** వాళ్ల భాష మార్పు చేయలేదు. ఇది ఏ వాక్యం?

1) కర్తరి వాక్యం 2) కర్మణి వాక్యం

3) పరోక్ష వాక్యం 4) కర్మణి, పరోక్ష వాక్యం

**39.** కిందివాటిలో నిత్య ఏక వచనం ఏది?

1) నిచ్చులు 2) పేలాలు 3) ఆవాలు 4) గుడాలు

**40.** తెలుగులో గజల్ ప్రక్రియకు ప్రాణం పోసినవారు?

1) దాశరథి 2) సి.నా.రె. 3) శ్రీనివాస్ 4) కాళోజీ

**41.** పీనుగ సింగారం, అంగట్లవ్వ, నెత్తిమీద నిత్తారం అనేవి

1) సామెతలు 2) జాతీయాలు 3) అవ్యయాలు 4) విశేషణ నామాలు

**42.** అర్థ విస్తృతి పొందిన పదం

1) శాలంకాయనులు 2) పద్మశాలీయులు 3) కర్మ 4) చీర

**43.** ఈ రోజు వర్షం కురుస్తుంది.

ఈ రోజు వర్షం కురుస్తుందో, కురవదో

ఈ రోజు వర్షం కురవొచ్చు

1) సందేహార్థకం, నిశ్చయార్థకం, సంభావనార్థకం 2) నిశ్చయార్థకం, సందేహార్థకం, అనుమత్యర్థకం

3) నిశ్చయార్థకం, సంభావనార్థకం, సందేహార్థకం 4) నిశ్చయార్థకం, సందేహార్థకం, సంభావనార్థకం

**44.** కత్తి సాము, కట్టె సాముల్లో ప్రవీణులైనవారిని మన పల్లెటూళ్లలో చూడవచ్చు. ఇది ఏ వాక్యం?

1) సామాన్య 2) సంయుక్త 3) సంశ్లిష్ట 4) సంశ్లేష

**45.** ఆయన నా పని ప్రగతిని చూడటానికి జింఖానా నుండే నేరుగా తన టెన్నిస్ డ్రెస్‌లో వచ్చేశాడు. ఈ వాక్యంలోని అసమాపక క్రియ?

1) శత్రర్థకం 2) క్త్వార్థం 3) అనంతర్యార్థకం 4) తుమున్నర్థకం

**అపరిచిత గద్యం:**

పాల్కురికి సోమనాథుడి బసవపురాణం సప్తమాశ్వాసంలో 38 ద్విపదల్లో సంక్షిప్తంగా ఉద్భటుని వృత్తాంతం ఉంది. ఉద్భటారాధ్య చరిత్రలో కాశీ క్షేత్ర మహాత్మ్యాన్ని తెలిపే మదాలసుడి చరిత్రను రామలింగకవి 178 గద్య పద్యాల్లో విపులంగా వర్ణించాడు. శివుడి ఘర్మజలంతో పుట్టినవాడు ఉద్భటారాధ్యుడు. అతడి శైవమత ప్రచారమే ఉద్భటారాధ్య చరిత్ర.

**46.** కాశీ క్షేత్ర మహాత్మ్యాన్ని తెలిపే చరిత్ర

1) బసవ పురాణం 2) పండితారాధ్య చరిత్ర

3) ఉద్భటారాధ్య చరిత్ర 4) మదాలసుని చరిత్ర

**47.** బసవ పురాణంలో సంక్షిప్తంగా ఉన్నది

1) ఉద్భటుడి వృత్తాంతం 2) శివుడి వృత్తాంతం

3) మదాలసుడి వృత్తాంతం 4) కాశీక్షేత్ర వృత్తాంతం

**48.** మదాలస చరిత్రను విపులంగా వర్ణించినవారు–

1) పాల్కురికి సోమనాథుడు 2) రామలింగకవి

3) మదాలసుడు 4) ఉద్భటుడు

**49.** శివుడి ఘర్మజలంతో పుట్టినవాడు

1) కుమార స్వామి 2) గణపతి 3) ఉద్భటారాధ్యుడు 4) మదాలసుడు

**అపరిచిత పద్యం:**

అన్నగరి చిరుత ఏనుగు
గున్నలపై నెక్కినిక్కి కోయగవచ్చున్
మిన్నేటి పసిడి తామర
లన్నన్ మరి ఏమి చెప్పనందలి కరులన్

**50.** ఈ పద్యంలోని అలంకారం?

1) ఉపమ 2) స్వభావోక్తి 3) అతిశయోక్తి 4) అర్థాంతరన్యాస

**51.** ఈ పద్యంలోని ఛందస్సు?

1) ఆటవెలది 2) తేటగీతి 3) ద్విపద 4) కందం

**52.** అన్నగరి – ఆ + నగరి ఏ సంధి?

1) ఆమ్రేడిత 2) అకార 3) త్రిక 4) నుగాగమ

**53.** ఏనుగు గున్న ఏ సమాసం?

1) విశేషణ పూర్వపద కర్మధారయం 2) విశేషణ ఉత్తరపద కర్మధారయం

3) ఉపమాన పూర్వపద కర్మధారయం 4) ఉపమాన ఉత్తరపద కర్మధారయం

www.eenadupratibha.net

**54.** పసిడి అనే పదానికి పర్యాయ పదం కానిది

1) బంగారం, స్వర్ణం 2) అపరంజి, పుత్తడి, 3) పైడి, కాంచనం 4) ప్రసూనం, విరి

**55.** స్వతస్సిద్ధవాదాన్ని ప్రతిపాదించినవారు

1) నోమ్ ఛోమ్‌స్కీ 2) నార్వే 3) సఫీర్ 4) పాటర్

**56.** వర్ణమార్పిడి దోషానికి ఉదాహరణ

1) సుతిలి – తులిసి 2) మిగిలిన – మిగిలిన 3) చాలా – చానా 4) అన్నీ

**57.** హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించిన సంవత్సరం?

1) 1960 2) 1930 3) 1927 4) 1937

**58.** 'గుర్తించడం' అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?

1) వినియోగం 2) సృజనాత్మకత 3) అవగాహన 4) జ్ఞానం

**59.** 'కరికులమ్' అనేది ఏ భాషా పదం?

1) లాటిన్ 2) ఫ్రెంచి 3) గ్రీకు 4) ఆంగ్లం

**60.** బహుళైచ్ఛిక ప్రశ్నలు ఏ రకమైనవి?

1) లఘోత్తర 2) లక్ష్యాత్మక 3) దీర్ఘోత్తర 3) ఏదీకాదు

**61.** Choose the correct preposition for the blank. Open your book ..... page number 4.

1) on 2) at 3) from 4) of

**62.** Change the narration.

He said, "May God might pardon that sinner".

1) He asked that God might pardon that sinner

2) He prayed that God might pardon that sinner

3) He prayed that God might pardon this sinner

4) None of these

**63.** Find the correct spelt word.

1) Statinery 2) Quenine 3) Treasurey 4) Receipt

**64.** Fill in the blank space.

A ...... of years.

1) Series 2) Chain 3) Band 4) Bundle

**65.** Change the voice.

Is he teaching me?

1) Are you being taught by him?

2) Am I being taught by he?

3) Am I being taught by him?

4) I am being taught by him?

www.eenadupratibha.net

**66.** The weather was bad today.

Iam not going to college today.

Combine the above two sentences into complex.

1) The weather was bad today, so Iam not going to college today.

2) The weather was bad today, therefore Iam not going to college today.

3) Iam not going to college today due to bad weather.

4) As the weather bad today, Iam not going to college today.

**67.** Choose the right answer.

"For good" means

1) Very good  2) Best  3) Forever  4) At last

**68.** Choose one word for the following group of words.

A sweet dish served after the main meal.

1) Desert  2) Dessert  3) Deseert  4) Deserte

**69.** Find the correct sentence.

1) Sun sets in west.  2) Simpy is honest girl.

3) A dog is faithful animal.  4) He prefers to travel by air.

**70.** Complete the sentence.

Horses have no ...... But cows have.

1) Horns  2) Horn  3) Hornes  4) Ears

***(71 – 80) Direction:* Read the passage given below and answer the questions that follow by selecting the most appropriate option.**

Long ago there ruled a king named Dasharatha in Ayodhya. He was a very kind ruler. He loved hunting very much. Every hunting day he went in a near by forest. He was also a very good shot. There lived a blind old couple in his kingdom. They had a son, Shrawana. He was very obedient boy. He always served his old parents. They were very happy with him. They always blessed him. They wished to go on a pilgrimage.

**71.** Who ruled over Ayodhya?

1) Shrawana ruled over Ayodhya  2) Dasharatha ruled over Ayodhya

3) The Hunter ruled over Ayodhya  4) None of these

**72.** What kind of ruler was he?

1) He was a poor ruler  2) He was a hunting type ruler

3) He was a kind ruler  4) All of the above

**73.** What did Dasharatha love very much?

1) He loved hunting very much  2) He loved Shrawana very much

3) He loved blind old couple  4) None of these

**74.** Where did Dasharatha go on hunting day?

1) He went near the house of blind old couple

2) He went in the kingdom of Shrawana

3) He went in the jungle of Patana

4) He went in a near by forest on hunting day

**75.** Was Dasharatha a good shot?

1) No, so Shrawana was killed

2) Yes, he was good shot

3) No, he was a kind ruler

4) All of above

**76.** What was the name of son of blind couple?

1) Ayodhya was the name of son of blind couple

2) Dasharatha was the name of son of blind couple

3) Shrawana was the name of son of blind couple

4) None fo these

**77.** Who lived in his kingdom?

1) Shrawana, a very obedient boy

2) An old coule with his son

3) Both of the above

4) None of the above

**78.** Why were they happy with their son?

1) He was very kind ruler | 2) He was very handsome

3) He was a good shooter | 4) He always served them

**79.** Who blessed Shrawana?

1) Dasharatha, the ruler of Ayodhya | 2) The old couple

3) Shrawana himself | 4) A pilgrimage

**80.** Where did they wish to go?

1) They wished to go on a pilgrimage

2) They wished to go to near by forest

3) They wished that their son become a ruler

4) All of the above

**81.** Team, Army, Class and Crowd are examples of the noun

1) Common noun   2) Abstract noun   3) Material noun   4) Collective noun



www.eenadupratibha.net
www.eenadupratibha.net

www.eenadupratibha.net

**82.** Find the sentence in which reflexive pronoun is used

1) I myself will lift the bundle 2) I hunt myself

3) He himslef broke his slate 4) You yourslef can study

**83.** Death is preferable ....... dishonour.

1) than 2) of 3) to 4) for

**84.** Find the correct sentence of verb

1) Two and two makes four 2) How you know that?

3) I do not know how to cycle 4) I do not known how to cycle

**85.** Information transfer takes place in ........ directions.

1) one 2) two 3) three 4) four

**86.** Short vowles are .........

1) four 2) five 3) six 4) seven

**87.** One impotant part of remedial teaching is .......

1) announcing the marks 2) giving more home work

3) making the home work 4) re-teaching

**88.** Poor eye span affects ........

1) listening 2) speaking 3) reading 4) writing

**89.** CIEFL is in .......

1) Hyderabad 2) Mysore 3) Bangalore 3) Delhi

**90.** a method is a set of .........

1) techniques 2) procedures 3) examples 4) all the above

**91.** x : y = 8 : 9, x : z = 6 : 5 అయితే y : z?

1) 9 : 5 2) 5 : 9 3) 27 : 20 4) 20 : 27

**92.** 60 మంది మనుషులు ఒక పనిని 20 రోజుల్లో చేయగలరు. వారిలో 40 మంది పురుషులు ఆ పనిని 40 రోజుల్లో చేయగలరు. మిగిలిన 20 మంది స్త్రీలు ఆ పనిని ఎన్ని రోజుల్లో చేయగలరు?

1) 20 2) 40 3) 60 4) 80

**93.** P = Rs.1000, N = 2 సంవత్సరాలు, R = 10% అయితే చక్రవడ్డీ, బారువడ్డీల మధ్య భేదం రూపాయల్లో...

1) 210 2) 10 3) 1210 4) 200

**94.** A లో $14\frac{2}{7}$%, B లో $12\frac{1}{2}$% కి సమానం, B – A = 1000 అయితే B = ?

1) 6000 2) 7000 3) 8000 4) 9000

**95.** ఒక కంపెనీ విలువ సోమవారం రూ.7.50, మంగళవారం అది 6% పెరిగి బుధవారానికి 1.5% తగ్గింది. తిరిగి గురువారం 2% తగ్గితే శుక్రవారం ఆ షేర్ విలువ ఎంత? (రూపాయల్లో)

1) 7.67 2) 9.52 3) 8.73 4) ఏదీకాదు

www.eenadupratibha.net

**96.** 1 : 45 నిమిషాలకు గడియారంలోని రెండు ముళ్లమధ్య కోణం

1) $14\ 1\frac{1}{2}°$ 2) $14\ 2\frac{1}{2}°$ 3) $15\ 3\frac{1}{2}°$ 4) ఏదీకాదు

**97.** $6.\overline{8} - 2.\overline{58}$ విలువ

1) $4.\overline{29}$ 2) $4.\overline{30}$ 3) $3.\overline{2}$ 4) $4.\overline{38}$

**98.** 6 9 2 9 2 లో 9 స్థాన విలువల మొత్తం–

1) 198 2) 8910 3) 9910 4) 9090

**99.** $x = 3^7 \times 7^9$గా రాస్తే xకు ఉన్న కారణాంకాల సంఖ్య–

1) 40 2) 50 3) 60 4) 80

**100.** మూడు గ్రహాలు సూర్యుడి చుట్టూ 200, 250, 300 రోజులు తమ వలయాల్లో ఒకసారి తిరిగి వస్తాయి. ప్రస్తుత రోజులో ఉన్న స్థానంలోకి ఎన్ని రోజుల తర్వాత తిరిగి రాగలవు?

1) 500 2) 300 3) 3000 4) ఏదీకాదు

**101.** మూడు సంఖ్యల కసాగు 360, వాటి నిష్పత్తి 2 : 3 : 4 అయితే వాటి మొత్తం ఎంత?

1) 240 2) 270 3) 390 4) 320

**102.** 14, x, y, 18, 17 అనే అవర్గీకృత దత్తాంశ సగటు మధ్యగతం yకి సమానం. y = x + 1 అయితే మధ్యగతం?

1) 14 2) 16 3) 17 4) 18

**103.** ఒక కుటుంబం మొత్తం ఆదాయం రూ.40,000. వాటి నుంచి రూ.15,000 పొదుపు చేస్తున్న వృత్తరేఖ చిత్రం గీయడంలో పొదుపును సూచించే సెక్టరు కోణం–

1) 115° 2) 125° 3) 154° 4) 135°

**104.** ఒక క్రమ బహుభుజి ఏ అంతర కోణమైనా దాని బాహ్యకోణం కంటే 60° ఎక్కువైతే ఆ బహుభుజి భుజాల సంఖ్య–

1) 7 2) 8 3) 9 4) 6

**105.** రెండు త్రిభుజ భుజాలు వరుసగా 2 సెం.మీ. 3 సెం.మీ. 4. సెం.మీ.; 3 సెం.మీ., 4.5 సెం.మీ. 6 సెం.మీ. లకు సమానమైతే వాటి వైశాల్యాలకు నిష్పత్తి?

1) 4 : 9 2) 2 : 3 3) 5 : 9 : 5 4) 4 : 7

**106.** Tangent అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించిన వ్యక్తి–

1) అల్ ఖ్వారజ్మీ 2) థామస్ ఫెన్కే 3) లెనార్డ్ ఆయిలర్ 4) థేల్స్

**107.** లంబకోణ త్రిభుజానికి లాక్షణిక ఉపపత్తిని ఇచ్చిన గణిత శాస్త్రవేత్త–

1) భాస్కరాచార్యుడు 2) ఆర్యభట్ట 3) రెండో భాస్కరుడు 4) బ్రహ్మగుప్తుడు

**108.** $\Delta$ PQR లో $\angle P + \angle Q = 90°$ అయితే $\angle Q + \angle R = 145°$ త్రిభుజంలో అతి చిన్న కోణం

1) 15° 2) 25° 3) 35° 4) 55°

**109.** ఒక బాలుడు 8 సెం.మీ. భుజం ఉన్న ఒక సమ ఘనాన్ని 64 సమఘనాలుగా తయారుచేస్తే, పెద్ద సమఘనంలో చిన్న సమఘనం ఘనపరిమాణ శాతం–

1) $12\frac{1}{2}$ 2) $1\frac{9}{16}$ 3) $25\frac{1}{2}$ 4) $16\frac{3}{4}$

**110.** ఒక క్రమ n – బహుభుజి సౌష్ఠవ అక్షాల సంఖ్య (n సరి సంఖ్య)

1) n! 2) n + 1 3) n 4) n – 1

**111.** $8\sqrt{2}$ సెం.మీ. భుజం ఉన్న సమ ఘనాన్ని కర్ణం వెంబడి అడ్డంగా కోస్తే ఏర్పడే తల వైశాల్యం?

1) 64 సెం.మీ.$^2$ 2) $128\sqrt{2}$ సెం.మీ.$^2$ 3) 256 సెం.మీ.$^2$ 4) 128 సెం.మీ.$^2$

**112.** $B = \{x/x \geq 1; x \leq 5\}$కు రోస్టరు రూపం

1) $B = \{2, 3, 4\}$ 2) $B = \{1, 2, 3, 4\}$ 3) $B = \{1, 2, 3, 4, 5\}$ 4) $B = \{2, 3, 4, 5\}$

**113.** సమితి A కి శూన్యేతర క్రమోప సమితుల సంఖ్య '0' అయితే n(A) విలువ?

1) 0 2) 1 3) 2 4) 3

**114.** $x + \frac{1}{x} = 2$ అయితే $x^2 - \frac{1}{x^2}$ విలువ ఎంత?

1) 2 2) 0 3) 4 4) ఏదీకాదు

**115.** వాయుగత కణజాలం కింది ఏ మొక్కల్లో ఉంటుంది?

1) ఎడారి మొక్కలు 2) నీటి మొక్కలు 3) భౌమ్య మొక్కలు 4) టండ్రా మొక్కలు

**116.** కిందివాటిలో సరికానిది–

1) రైబోజోమ్స్ – ప్రొటీన్‌లు 2) మైటోకాండ్రియా – కణశ్వాసక్రియ

3) లైసోజోమ్స్ – నిల్వచేసే సంచులు 4) క్లోరోప్లాస్ట్ – కిరణజన్యసంయోగ క్రియ

**117.** జీవుల శరీర నిర్మాణాలు, పనిచేసే విధానాలకు సంబంధించిన విభాగం–

1) అనాటమీ 2) ఆర్నిథాలజీ 3) ఎంటమాలజీ 4) అగ్రోనమీ

**118.** వైరస్ వల్ల రాని వ్యాధి–

1) కలరా 2) డిఫ్తీరియా 3) క్షయ 4) పైవన్నీ

**119.** ముళ్ల లాంటి చర్మం ఉండే జీవులను చేర్చిన వర్గం–

1) మొలస్కా 2) ఇఖైనోడర్మేటా 3) అనెలిడా 4) పోరిఫెరా

**120.** కిందివాటిలో సరైంది–

1) బీఫ్ – ఎద్దు మాంసం 2) పోర్క్ – పంది మాంసం

3) మటన్ – గొర్రె మాంసం 4) పైవన్నీ

**121.** పరాన్నజీవనం గడిపే మొక్క–

1) ఒరైజా సటైవా 2) కస్క్యూటా 3) హైబిస్కస్ 4) హీలియాంథస్

**122.** Raspira అంటే పీల్చడం. అయితే ఈ పదం ఏ భాషకు చెందింది?

1) ఇంగ్లిష్ 2) లాటిన్ 3) ఫ్రెంచ్ 4) గ్రీకు

**123.** పాము కాటుకు విరుగుడుగా ఉపయోగించే ఆల్కలాయిడ్–

1) సర్పగ్రంధి 2) రిసర్పిన్ 3) వేరు 4) సర్పెంటిన్

**124.** కిందివాటిలో వేర్ల ద్వారా శాఖీయ వ్యాప్తి జరిపేది–

1) పసుపు 2) బంగాళాదుంప 3) రణపాల 4) ముల్లంగి

**125.** లాలాజలంలోని టయలిన్/అమైలేజ్ అనే ఎంజైమ్ వేటిపై చర్య జరుపుతుంది?

1) ప్రొటీన్ 2) కొవ్వులు 3) కార్బొహైడ్రేట్‌లు 4) అన్నీ

**126.** రవి అనే విద్యార్థికి తల పగిలి రక్తం కారుతుండగా వెంటనే ఒక విటమిన్ రక్తస్కందనంలో ప్రధాన పాత్ర వహించి రక్త ప్రసరణను అడ్డుకుంది – ఆ విటమిన్ పేరేంటి?

1) రక్త ఫలకికలు 2) థ్రాంబోలైనేజ్ 3) ఫిల్లోక్వినోన్ 4) అన్నీ

**127.** సాధారణ ఉష్ణోగ్రత వద్ద అంచు వరకు నీరున్న ఒక పాత్రని 4 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు వేడిచేసినప్పుడు ఆ నీరు–

1) పొర్లిపోతుంది 2) మారదు

3) నీటి మట్టం తగ్గిపోతుంది 4) నీటి మట్టం మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది.

**128.** ఒక ధ్వని తరంగంలో పక్కపక్కనే ఉన్న సంపీడన, విరళీకరణాల మధ్య దూరం 20 సెం.మీ. అయితే ధ్వని తరంగ తరంగ దైర్ఘ్యం ఎంత?

1) 10 సెం.మీ. 2) 20 సెం.మీ. 3) 30 సెం.మీ. 4) 40 సెం.మీ.

**129.** గాలిలో ఉండే గాలిబుడగ ఏ విధంగా ప్రవర్తిస్తుంది?

1) కుంభాకార కటకం 2) పుటాకార కటకం 3) పుటాకార దర్పణం 4) కుంభాకార దర్పణం

**130.** భూమి ఆవేశం ఎంత?

1) 6400 వోల్ట్ 2) $36 \times 10^{15}$ కూలూంబ్

3) శూన్యం 4) అనంతం

**131.** ఒక తేలికైన, బరువైన రెండు వస్తువులను శూన్యంలో ఒకేఎత్తు నుంచి ఏకకాలంలో వదిలితే ఏది త్వరగా నేలకు చేరుతుంది?

1) బరువైంది 2) తేలికైంది

3) రెండూ ఏకకాలం 4) శూన్యం కాబట్టి కిందికి రావు

**132.** కిందివాటిలో ఎక్కడ వస్తువు బరువు అధికంగా ఉంటుంది?

1) నీటిలో 2) కిరోసిన్‌లో 3) గాలిలో 4) శూన్యంలో

**133.** బేకింగ్ సోడాకు... కలిపితే బేకింగ్ పౌడర్ ఏర్పడుతుంది.

1) ఎసిటిక్ ఆమ్లం 2) సిట్రిక్ ఆమ్లం 3) టానిక్ ఆమ్లం 4) టార్టారిక్ ఆమ్లం

**134.** కిందివాటిని మండించినప్పుడు ఎలాంటి వ్యర్థాలు వెలువడుతాయి?

1) పెట్రోల్ 2) నేలబొగ్గు 3) ఎల్‌పీజీ 4) సౌరశక్తి

**135.** టూత్‌పేస్ట్‌లో ... ఉంటుంది.

1) $Mg(OH)_2$ 2) $Ca(OH)_2$ 3) $Zn(OH)_2$ 4) NaOH

**136.** పారాసిన్ మైనం ఒక–

1) పెట్రోల్ 2) పెట్రోకెమికల్ 3) కిరోసిన్ 4) ఏదీకాదు

**137.** జనపనార ...తో కలిపి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ తయారుచేస్తారు.

1) సిలికాన్ డై ఆక్సైడ్ 2) సిలికాన్ నైట్రేట్ 3) సిలికాన్ సల్ఫైడ్ 4) సిలికా

**138.** పాలీ ఎమైడ్స్, .....ను కరిగించి నైలాన్‌ను తయారుచేస్తారు

1) కార్బొసిలిక్ ఆమ్లం 2) ఎసిటిక్ ఆమ్లం 3) అడిసిక్ ఆమ్లం 4) సిట్రిక్ ఆమ్లం

**139.** విద్యార్థి నమూనాలను తయారుచేసిన అతడిలోని నైపుణ్యం–

1) హస్తలాఘవ నైపుణ్యం
2) పరిశీలనా నైపుణ్యం
3) చిత్రలేఖన నైపుణ్యం
4) అభివ్యంజన నైపుణ్యం

**140.** గణితాధ్యయనం వల్ల విద్యార్థిలో తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెంపొందితే అతడిలో పెంపొందిన గణిత విలువ–

1) ప్రయోజన
2) క్రమశిక్షణ
3) సాంస్కృతిక
4) నైతిక

**141.** నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్వహించే నిర్మాణాత్మక మదింపులో లఘుపరీక్షకు వచ్చిన మార్కులు 15 అయితే అతడి గ్రేడు–

1) $A^+$
2) $B^+$
3) B
4) A

**142.** విద్యార్థిలో సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించే అంశం

1) విద్యా ప్రణాళిక
2) విషయ ప్రణాళిక
3) పై రెండూ
4) ఏదీకాదు

**143.** విద్యార్థి తరచుగా చారిత్రక ప్రదేశాలను సందర్శించడం, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదువుతున్న అతడు సాధించిన లక్ష్యాలు వరుసగా–

1) ఆసక్తి, వైఖరి
2) వైఖరి, ఆసక్తి
3) ఆసక్తి, ఆసక్తి
4) వైఖరి, వైఖరి

**144.** ప్రక్రియా నైపుణ్యాలకు సంబంధించి సమకాలీన ప్రక్రియ కానిది–

1) దత్తాంశ నిర్వహణ
2) ప్రయోగాలు చేయడం
3) పరికల్పన చేయడం
4) ప్రాగుక్తీకరించడం

**145.** ఉల్కలు భూమి ఆవరణంలోకి రాగానే మండిపోవడానికి కారణాలను తెలిపితే అతడు సాధించిన లక్ష్యం–

1) జ్ఞానం
2) అవగాహన
3) వినియోగం
4) నైపుణ్యం

**146.** చేయడం ద్వారా అభ్యసనం, జీవించడం ద్వారా అభ్యసనం అనే సూత్రాలపై ఆధారపడిన బోధనా పద్ధతి

1) ఆగమన పద్ధతి
2) అన్వేషణ పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి
4) పరిష్కార పద్ధతి

**147.** Apprespective mass theory of learning ప్రభావం చూపే అంశం

1) హెర్బార్ట్ బోధనా దశలు
2) విషయ విశదీకరణ
3) ఉపాధ్యాయుడి సన్నాహం
4) సిమ్యులేషన్

**148.** ఒక విద్యార్థికి ఒక పరీక్షను నిర్వహించగా వచ్చిన మార్కులు 49/50. అదే విద్యార్థికి అదే పరీక్షను ఒక వారం రోజుల తర్వాత నిర్వహిస్తే అతడికి వచ్చిన మార్కులు 43/50 అయితే పరీక్షకు లోపించిన లక్షణం–

1) సప్రమానత
2) విశ్వసనీయత
3) విషయ నిష్టత
4) ఆచరణాత్మకత

**149.** కిందివాటిలో అవగాహన లక్ష్య స్పష్టీకరణం కానిది–

1) అకరణీయ సంఖ్యలకు ఉదాహరణ ఇస్తారు
2) అకరణీయ సంఖ్యలను వర్గీకరిస్తారు
3) అకరణీయ సంఖ్యలను గుర్తిస్తారు
4) అకరణీయ సంఖ్యలకు కరణీయ సంఖ్యలకు తేడాలు చెబుతారు

**150.** శాంకవ పరిచ్ఛేదనంపై 9కి పైగా పుస్తకాలు రచించింది–

1) హెరాన్
2) ఆర్కిమెడిస్
3) హిప్పార్కస్
4) అపలోనియస్

## జవాబులు

1-2; 2-1; 3-2; 4-3; 5-2; 6-1; 7-4; 8-2; 9-2; 10-1; 11-4; 12-1; 13-4; 14-2; 15-3; 16-3; 17-4; 18-4; 19-4; 20-3; 21-1; 22-1; 23-4; 24-2; 25-3; 26-1; 27-4; 28-2; 29-2; 30-2; 31-4; 32-4; 33-3; 34-3; 35-2; 36-3; 37-4; 38-1; 39-1; 40-1; 41-2; 42-2; 43-4; 44-2; 45-4; 46-4; 47-1; 48-2; 49-3; 50-3; 51-4; 52-3; 53-4; 54-4; 55-1; 56-4; 57-4; 58-4; 59-1; 60-2; 61-2; 62-2; 63-4; 64-1; 65-3; 66-4; 67-3; 68-2; 69-4; 70-2; 71-2; 72-3; 73-1; 74-4; 75-2; 76-3; 77-3; 78-4; 79-2; 80-1; 81-4; 82-2; 83-1; 84-3; 85-2; 86-4; 87-4; 88-3; 89-1; 90-2; 91-3; 92-2; 93-2; 94-3; 95-1; 96-2; 97-2; 98-4; 99-4; 100-3; 101-2; 102-2; 103-4; 104-4; 105-1; 106-2; 107-3; 108-3; 109-2; 110-3; 111-2; 112-3; 113-2; 114-2; 115-2; 116-3; 117-1; 118-4; 119-2; 120-4; 121-2; 122-2; 123-2; 124-4; 125-3; 126-3; 127-3; 128-4; 129-1; 130-4; 131-3; 132-4; 133-4; 134-3; 135-2; 136-2; 137-2; 138-3; 139-1; 140-2; 141-4; 142-1; 143-3; 144-4; 145-3; 146-3; 147-1; 148-2; 149-3; 150-4.

**(ఈ ప్రశ్నపత్రాన్ని హనుమకొండ (వరంగల్)లోని భవితశ్రీ అకాడెమీ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net
www.eenadupratibha.net